తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
02 జూలై 2025
పేజీలు : 08





# బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుదాం

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, జులై 01(జనంసాక్షి) :** జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుటకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 తేదీ నుండి 31 వ తేదీ వరకు నెలరోజులు ఈ ఆపరేషన్ ముస్కాన్-11 నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల రోజులు పోలీసు శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సంక్షేమ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న బాల కార్మికులను, గుర్తించి బాలలను రక్షించాలని, బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు జిల్లాలోని వివిధ రిస్క్ ఏరియాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న బాలలను రెస్కి చేయాలని సూచించారు. విద్యాశాఖ ద్వారా గుర్తించబడిన బడి బయట ఉన్నటువంటి బాలలను గుర్తించి వారిని తక్షణమే పాఠశాలల్లో చేర్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు బాలల పరిరక్షణ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిరోజు గుర్తించబడిన హాట్స్పాట్లను సందర్శించి బాలలను బాల కార్మికులను రిస్కీ చేయాలని బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లాలో గర్భిణీ స్త్రీలందరూ హాస్పటల్లోనే ప్రసవం అయ్యేలాగా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రసవమైన ప్రతి శిశువును అందరు అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని జిల్లాలో ఎలాంటి బాలల అమ్మకానికి అక్రమ దత్తతకి తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా డిఎస్పీ రవీందర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలో రెండు సబ్ డివిజన్లో వారీగా రెస్క్యూ టీమ్లను ఏర్పాటు చేశామని, ఆ రేస్కీ టీములలో పోలీసు చైల్డ్ వెల్ఫేర్ కార్మిక శాఖ ఇతర అధికారులు ప్రతిరోజు రెస్క్యూలో పాల్గొంటారని అన్నారు. మిగతా 2లో..

# గురుకుల విద్యార్థిని శ్రీవాణి బలవన్మరణం కలిచివేసింది

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జులై 1 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏకు శ్రీవాణి హాస్టల్ గదిలో ఉరివేసుకొని బల వన్మరణం పాల్పడిన ఘటన ఎంతో కలిచివేసినదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శ్రీవాణి ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరంన్నర కాలంలో గురుకుల పాఠశాలలలో ఇలాంటి సంఘటనలో ఎన్నో జరిగాయన్నారు.సంఘటన తెలిసిన వెంటనే తాను అందుబాటులో లేకున్న సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే స్పందించలేదన్నారు.ఈ ఘటనకు పూర్తి భాద్యులు అధికారులదేనని అన్నారు.తెలిసి తెలియని వయసులో పిల్లలు తప్పుచేస్తే కౌన్సిలింగ్ చేసి సరిదిద్దాల్సిన బాధ్యత గురుకుల యాజమాన్యానిదని అన్నారు.కానీ ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థినులను యాజమాన్యమే బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిసిందన్నారు.ఆ భయంతో చిన్నారులు ఇలాంటి ఘటనలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదపిల్లల ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనతో మిగతా పిల్లల తల్లితండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.శ్రీవాణి కుటుంబాన్ని అండగా ఉంటామని,ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి కారణమైన వారిని శిక్షించే వరకు ప్రభుత్వంపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, జూలై 1 (జనం సాక్షి):** ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం కనీస మౌలిక సదుపాయాలు కల్పనపై విద్యా, టిజిడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కల్పనకు జిల్లాలోని 5 జూనియర్ కళాశాలలకు 41.07 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇట్టి నిధులతో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. ఈ నిధులతో సివిల్ మరమ్మతులు,



ఎలక్ట్రికల్, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి సదుపాయాలపై ఫోకస్ చేయాలని, ఇట్టి పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, టీజడబ్ల్యూఐడిసి డిఈ రామకృష్ణ, ఏఈ మహేందర్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే 8 డిస్పెన్సరీలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు

**నస్పూర్ (జనంసాక్షి):** ఏరియా ఆర్కే 8 డిస్పెన్సరీలో డాక్టర్ పి రమేష్ బాబు ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం ఎం శ్రీనివాస్ పాల్గొనగా జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ డాక్టర్ బిదాస్ చంద్ర రాయ్ ఆరోగ్య రంగానికి చేసిన సేవలకు గుర్తుగా 1991 జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మొదటిసారిగా జరుపుకున్నామని, ఆయన పుట్టిన రోజునే జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. సింగరేణి వైద్యులు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో అన్ని విధాల ముందు ఉంటున్నారని, ఏరియా వైద్య సిబ్బంది ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవ అనివర్వచనీయమైనదని కొనియాడారు. నస్పూర్, ఆర్కే 8 డిస్పెన్సరీలలో ఆదునిక వైద్య సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలియజేసారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన



జాగ్రత్త చర్యల కరపత్రాన్ని జిఎం ఆవిష్కరించారు. ఏరియా నుండి ఉత్తమ వైద్యులుగా ఎన్నికైన డాక్టర్ మురళీధర్, డాక్టర్ లోకనాథ్ రెడ్డి లకు ప్రశంసా పత్రాలను జిఎం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, ఆర్కే 8 డిస్పెన్సరీ పిట్ కార్యదర్శి విజయలక్ష్మి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**లక్సెట్టిపేట జూలై 1 (జనం సాక్షి) :** 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ కే సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు 15వ వార్డ్ నందు తడి చెత్త పొడి చెత్త డోర్ టు డోర్ కలెక్షన్స్, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించుట 15వ వార్డు నందు మునిసిపల్ సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహించారు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాకేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ప్రశాంత్, నరేష్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ అక్కల వినోద్ కుమార్, 15వ వార్డ్ ఆఫీసర్ కేతం సువర్ణ, జవాన్ దినేష్ , అశోక్, మునిసిపల్ జూనియర్ అసిస్టెంట్లు మునిసిపల్ వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## ఉద్యోగికి పదవి విరమణ జీవితంలో కీలక ఘట్టం

**నిర్మల్ జిల్లా డిటిడబ్ల్యు జాదవ్ అంబాజీ.....**



ముధోల్, జూలై 01 (జనం సాక్షి) ప్రతి ఉద్యోగికి పదవి విరమణ జీవితంలో కీలక ఘట్టమని నిర్మల్ జిల్లా గిరిజన శాఖ అధికారి జాదవ్ అంబాజీ అన్నారు. మండలంలోని డీలక్స్ ఫంక్షన్ హాల్ లో రాజారాం రాజన్న పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్నీ సిబ్బంది మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డిటిడబ్ల్యు జాదవ్ అంబాజీ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మండల విద్యాధికారి రమణ, ప్రధాన ఉపాధ్యాయులు హాజరై శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజారాం రాజన్న ఉద్యోగరీత్యా చూపిన నిబద్ధత, విద్యార్థుల పట్ల తోటి ఉపాధ్యాయుల పట్ల చూపిన ప్రేమ అలాగే పాఠశాల దినదినాభివృద్ధి చెందడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులను పదవి విరమణ వలన దూరం కావడం బాధాకరమైనప్పటికీ పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పదని అన్నారు. విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై పూర్వ జ్ఞాపకాలను స్మరించుకొని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుదాం

14 సం.ల లోపు పిల్లలు ఏ పనిలో ఉన్నా, అలాగే 15-18 సం.ల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనిలో ఉన్నట్లయితే తప్పనిసరిగా వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ రెస్కి చేసిన ప్రతి బాలబాలికలను తక్షణమే వారి అవసరాలను బట్టి బాల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి బాల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు ఆయా బాలలను వసతి గృహాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఇటుక బట్టీలు, భవన నిర్మాణ రంగం, ఇతర వ్యవసాయ కార్యకలాపాల్లో బాలలు పనిచేయడానికి అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందని అన్నారు.

అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడుతూ ములుగు జిల్లా లో గతంలో ప్రత్యేక ఆపరేషన్ లో భాగంగా సంరక్షించిన పిల్లల వివరాలను వివరించారు, రెస్క్యూటీలో పాల్గొనే అధికారులు వివిధ మండలాలలో ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రెసిపీ చేసిన బాలలను పునరావాస కేంద్రాలకు తరలించడం, బాలల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఏహెచ్టియు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ములుగు ఏటూరునాగారం సబ్ డివిజనల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ కానిస్టేబుల్ లు, జిల్లా బాలల ప్రదర్శన విభాగం సిబ్బంది, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ ఏ నరేష్, చైల్డ్ లైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో నానో యూరియా...

**చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింత కింది వంశీ...**



**చెన్నారావుపేట, జూలై 1 (జనం సాక్షి):** రైతులకు నానో యూరియా అందుబాటులో ఉందని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింత కింది వంశీ మంగళవారం తెలిపారు. చెన్నారావుపేట గోదాంలో 96 నానో యూరియా బాటిల్లు, పాపయ్యపేట గోదాంలో 96 బాటిల్లు, కోనాపురం గోదాంలో 96 బాటిల్లు, ఉప్పరపల్లి గోదాంలో 96 బాటిల్ల చొప్పున మొత్తం 384 నానో యూరియా బాటిల్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఒక్క బాటిల్ రూ.225 కు అందించనున్నట్లు వివరించారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోని తమ పంటలకు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## ఈనెల 3న ఉచిత శిక్షణ, ఉపాధి మేళా

**ఎంపీడీవో విమల**



**నడికూడ, జూలై 1(జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 3 గురువారం రోజున నిరుద్యోగులకు శిక్షణ ఉపాధి మేళాను నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ. విమల తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు యువతీ యువకులకు దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకంలో భాగంగా నిరుద్యోగ యువతకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ,వర్చునాలిటీ డెవలప్మెంట్, లాజిస్టిక్ కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం ప్రముఖ కార్పొరేట్ కంపెనీలలో ఉపాధి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి యూనిఫామ్స్, స్కాలర్షిప్, కేంద్ర ప్రభుత్వ సర్టిఫికేట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం చే ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ తీసుకొని ఎంపీడీవో కార్యాలయంలో హాజరు కావాలని అన్నారు.

## ఎస్బీఐ ఆర్థిక సంక్షేమ పథకాల ప్రోగ్రామ్



**కాటారం, జూలై 1 (జనం సాక్షి) :** జూలై 1వ తేది నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకు జరుగనున్న జనసురక్షా ప్రచార కార్యక్రమం భారత ప్రభుత్వం సూచనల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ఆర్థిక సంక్షేమ పథకాలపై సమగ్ర శిబిరం నిర్వహించబడినట్లు ఎల్డిఎం తిరుపతి తెలిపారు. మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – కాటారం శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎల్డిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రధానమంత్రి జనధన్ యోజన ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , అటల్ పెన్షన్ యోజన , అలాగే కేవైసీ పునరుద్ధరణ నూతన నమోదులు మరియు పునర్నవీకరణలను చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఈ ప్రధాన ఆర్థిక సామాజిక భద్రతా పథకాల పరిధిని పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్, అంకుషాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ ఘన సన్మానం



**సారంగాపూర్,జూలై1(జనం సాక్షి) :** డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ కి ముస్లిం ఏక్తా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.... డాక్టర్ వేణుగోపాల్ గ ఎప్పుడు ప్రజల సేవలు చేస్తూ ఉంటారు. కరోణ సమయంలో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించారు ఎన్నో సార్లు రక్తదానం చేశారు తమ యొక్క మనసు జాలి మనసు ఎప్పుడు ప్రజల గురించి ఆలోచిస్తూనే ఉంటారు ఇలాంటి వాళ్లు నిర్మల్ లో తక్కువ మంది ఉన్నారు ఇలాంటి డాక్టర్లకు సపోర్ట్ గా నిలిచితే ప్రజలకు న్యాయం జరిగినట్లు అవుతుందని తెలిపారు. మా సొసైటీ నేషనల్ డాక్టర్ డే సందర్భంగా కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ ముజాహిద్ ,ఉపాధ్యక్షులు సాజిద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హష్మి ,ఇమ్రాన్, ఉదయ్,పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపిన సూపరిండెంట్ శ్రీనివాసులు



**లక్షెట్టిపేట జూలై 1 జనం సాక్షి :** లక్షెట్టిపేట మున్సిపాలిటీ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ డాక్టర్స్ డే సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి ఎప్పుడో ఒకప్పుడు వైద్యం అవసరం వస్తుంది చిన్న జ్వరం నుంచి పెద్ద శస్త్ర చికిత్స వరకు ఏదో ఒక దశలో మన ప్రాణాలను కాపాడే వ్యక్తిగా వైద్యులు నిలుస్తారు లక్షెట్టిపేట దండేపల్లి జన్నారం మండల ప్రజలకు తో పాటు నా తోటి వైద్యుల అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపి వారు మాట్లాడుతూ డాక్టర్ అనే వృత్తి ద్వారా నేను ప్రజలకు సేవలు అందించడంలో ధన్యునిగా భావిస్తున్నా అని,దాంట్లో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందించడానికి నేను అదృష్టంగా భావిస్తున్నాను అని,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యునిగా ఎంతోమంది ప్రజలు వస్తూ ఉంటారు వారికి సేవలు చేయడంలో నేను వైద్యునిగా చాలా సంతోష పడుతున్నాను తెలిపారు... ఈ కార్యక్రమం డా. సురేష్,డా. పవిత్ర మరియు వివిధ డాక్టర్స్ పాల్గొన్నారు...

## అంటు వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలి

**ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్**

**పర్వతగిరి జూలై 01 (జనం సాక్షి) :** మంగళవారం రోజున మండలంలో స్థానిక ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశము మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లతో పారిశుధ్య పనులు, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, వనమహోత్సవం మరియు నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, అంటువ్యాధులు సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్దిదారులు అందరూ కూడా పనులు మొదలుపెట్టేలా చూడాలని, బేస్ మెంట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి వివరాలు జూలై 10 లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో గుంతలు తవ్వి సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ ఎం పీ ఓ శేషు ఏపీవో సుశీల్ కుమార్, ఈసీ రాజు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## ప్రభుత్వం వెంటనే నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం అధ్యక్షులు**

**సారంగాపూర్,జూలై1(జనం సాక్షి) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో గత 20 సంవత్సరాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నా ఈ ఉద్యోగం పైననే మా కుటుంబాలన్నీ ఆధారపడి జీవిస్తున్నామనీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు టి సాయందర్ తెలిపారు.గత నాలుగు నెలల నుండి మాకు వేతనాలు అందక కుటుంబాలు చాలా ఇబ్బంది పడుతు పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక, ఇంట్లో ఖర్చులు కుటుంబాలను పోషించుకోలేక దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నామని మాతోపాటు ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్నా ఏపీఓలకు మరియు టీ లకు ఈసీలకు ,కంప్యూటర్ ఆపరేటర్లకు ఇదే పరిస్థితి ఉందని తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వం లేకుండా చూడాలి

- క్షేత్ర స్థాయి లో శానిటేషన్ ఇంజనీరింగ్ తనిఖీలు
- రోడ్డు పై చెత్త వేస్తే జరిమానాలు విధించాలని ఆదేశం





**వరంగల్ ఎంజీఎం, జూలై 1(జనంసాక్షి):** పారిశుధ్య నిర్వహణలో అలసత్వం లేకుండా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం హన్మకొండ పరిధి లోని 31,7,8 డివిజన్ లలో శానిటేషన్ తనిఖీలతో పాటు వడ్డేపల్లి బండ్ పై స్మార్ట్ సిటీ పనులు ప్రశాంత్ నగర్ లోగల 15 ఏం ఎల్ డి సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. హనుమకొండ పరిధిలోని 30,7,8 డివిజన్ లలో గల హనుమకొండ మెయిన్ రోడ్డు, చౌరస్తా ప్రాంతా ల్లో పర్యటించి గ్రీవెన్స్ లో స్థానికులు అందజేసిన ఫిర్యాదుల ఆధారంగా ఆ ప్రాంతంలో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నేపథ్య ంలో డిసిల్టేషన్ ప్రక్రియ నిరంతరం జరగాలని మెష్ (జాలీ)లు ఏర్పాటు చేయాలని, ఆక్రమణలకు పాల్పడకుండా చూడాలని ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే పెనాల్టీలు విధించడం,తొలగించడం చేయాలని రోడ్డుమీద చెత్త వేస్తే జరిమానాలు విధించాలని ఆదేశించిన కమిషనర్. నిబంధనలు ఉల్లంఘి ంచి చెత్త వేసిన టీ స్టాల్ యజమానికి రూ.10 వేలు పెనాల్టీ విధించాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య సిబ్బం ది తప్పకుండా రెయిన్ కోట్లు ధరించాలని సమయపాలన పాటించ డంతో పాటు నాలుగుసార్లు థంబ్ వేయాలని ఆదేశించారు.వడ్డేపల్లి బండ్ ను సందర్శించి స్మార్ట్ సిటీ స్కీమ్‌లో భాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఇంజ నీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బండ్ మీద ఏర్పాటు చేయా ల్సిన ప్లాంటేషన్ కు సంబంధించిన అంచనాలను తయారు చేసుకుని రావాల ని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. బట్టర్ ఫ్లై పార్కులో ఉన్న సమస్యలను గుర్తించి అట్టి పనుల ను పునరుద్ధరించాలని అన్నారు.అనంతరం ప్రశాంత్ నగర్‌లో గల 15 ఏం ఎల్‌డి సామర్థ్యంతో నిర్వహించబడుతున్న సీవేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను సందర్శించి చేపడుతున్న ప్రక్రియను అధి కారులను అడిగి తెలుసుకుని నిర్వహిస్తున్న రిజిస్టర్ లను కమిషనర్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సిఏం హెచ్ ఓడా.రాజారెడ్డి, హెచ్‌ఓ రమేష్, ఈఈ రవికు మార్, డిఈ కార్తీక్ రెడ్డి, ఏఈ మేనక, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, స్మార్ట్ సిటీ ప్రతినిధి పాల్గొన్నారు.

# శివుని పెళ్లి పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలి

- మండల విద్యాధికారి కొమురయ్య



**స్టేషన్ ఘన్పూర్, జూలై 01 (జనంసాక్షి):** శివునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని మండల విద్యాధికారి కొముర య్య ఉపాధ్యాయులకు సూచించారు. స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ని శివుని పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థు లకు ఇదే పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు రేవతి తన సొంత ఖర్చులతో టై,బెల్టులు,సాక్సులు,షూస్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావే శానికి శివునిపల్లి ప్రాథమికోన్న తపాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఆరిప్ రియాజుద్దీన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅ తిథిగా హాజరైన మండల విద్యాశాఖఅధికారి కొమురయ్య చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టులు, సాక్సులు, షూస్‌ల పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా విద్యా ర్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కూడా ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ఉండాలనే భావనతో పాఠశాలలో పని చేస్తున్న రేవతి వారి స్వం త ఖర్చులతో విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టులు, సాక్సు లు, షూస్ లను పంపిణీ చేసినం దున వారికి ముందుగా ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు .ప్రభుత్వ పాఠశాలలో ఉచితమధ్యా హ్న భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకా లు, ఉచిత నోట్ పుస్తకాలు అందించడం జరుగుతుందని, ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థిని విద్యార్థి కూడా క్రమం తప్పకు ండా పాఠశాలకు హాజరు కావాలని ఎలాం టి ఫీజులు, డొనేషన్లు తీసుకోవ డం జరగదని అన్నారు. మండల పరిధిలో ఆదర్శ ప్రభుత్వ పాఠశా లగా శివుని పల్లి పాఠశాలను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్ర మంలో శివునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు రాజేందర్,భూపాల్,రేవతి, అంగ న్వా డీ టీచర్ అరుణ, ఎమ్ ఆర్‌సి సిబ్బంది గిరి పాల్గొన్నారు.

# ఎరువుల కోసం అన్నదాతల పరేషాన్..!

- అధిక ధరలకు బ్లాక్‌లో విక్రయాలు
- ఎరువుల కొరతపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జూలై 1(జనంసాక్షి) ఫైల్ నెంబర్ 1 రైతులను యూరియా ఎరువుల కొరత ఇబ్బందులకు గురిచేస్తుంది. వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో రైతులకు యూరియా అవసరాలు ఎక్కువయ్యా యి. విత్తనం విత్తే ప్రారంభ సమయంలో యూరియా వినియోగం తప్పనిసరి అయింది. దీంతో రైతులు యూరియా లభించక ఇబ్బందులు పడుతున్నారు. అడపాదడపా.. కొద్దిపాటి ఎరువులు 1 ఎకరానికి 1 బస్తా యూరియా చొప్పు న రైతుల పాసుపుస్తకాల పై ముద్రలు వేస్తూ.. చాలీచాలని ఎరువులను అధికారులు పంపిణీ చేయిస్తున్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించింది. గత 15 సంవత్సరాల కాలంలో ఏనాడు ఎరువుల కోసం క్యూ లైన్లు కట్టి, ఎండలో ,వానలో నిల్చో వలసిన పరిస్థితి ఏర్పడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రైతులకు ఈ సమయం చాలా విలువైనది. విత్తనం విత్తుకొని, వ్యవసాయ పను లు చేసుకోవాల్సిన.. టైంలో ఎరువుల కోసం దుకాణాల చుట్టూ, సహకార సంఘాలు, ఆగ్రో షాపులు, గ్రోమోర్ షాపుల చుట్టూ.. తిరిగిన సరిపడ యూరియా బస్తాలు అన్నదాత లకు అందడం లేదు. దీంతో ఉదయం లేవగానే సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన రైతులు కాగజ్ నగర్ పట్టణానికి వస్తున్నా రు. కాగజ్ నగర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పంపిణీ జరుగుతు న్న కేంద్రం వద్ద రైతులు జాతర లాగా క్యూలైన్ కట్టి, తోపులాట చేసుకున్నారు. విషయాన్ని అధికారులు పోలీ సులకు సమాచారం అందించగా పోలీస్ బందో బస్తు మధ్య రైతులకు యూరియా బస్తాలు



పంపిణీ చేశారు. సహకార సంఘాల ద్వారా ఒక యూరియా బస్తా రు.270 లకే లభిస్తుంది. ప్రైవేటు డీలర్లు, వ్యవసాయ శాఖ అనుమతి పొందిన ఆగ్రో ఎరువుల షాపులు, గ్రోమోర్ షాపుల వద్ద యూరియా బస్తాలు కొనుగోలు చేయాలంటే ఒక్కో యూరియా బస్తా పై కనీసం రు.60 నుండి రు.100 పైన చెల్లించాల్సి వస్తుందని, దీంతో తమపై పెట్టు బడుల భారం పెరుగుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తపరు స్తున్నారు. రైతులు ఆగ్రో షాపు నుంచి యూరియా బస్తాలు కొనుగోలు చేసేట ప్పుడు పట్టా పాస్ పుస్తకం పై ఎకరాకు 1 యూరియా బస్తా చొప్పున కొనుగోలు చేస్తున్నారు. ఒక్క బస్తా యూరియాకు రు.330 చెల్లిస్తున్నప్పటికీ తమకు మాత్రం సంబంధిత ఆగ్రో రైతు డీలర్లు రు.266లకే రసీదులు ఇస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతు చెల్లించిన మొత్తానికి సరిపడా రసీదులను ఇవ్వాల్సిన డీలర్లు ఇలా తక్కువ చేసి రసీదులను ఇవ్వడ ంపై రైతులు మండిపడుతున్నారు.గత నెల చివర్లో సిర్పూ ర్ మాజీ ఎమ్మెల్యే కోనప్ప సిర్పూర్ నియోజకవర్గంలో ఎరువులు బ్లాక్‌లో విక్రయాలు జరుగుతు న్నాయని, అధికారులు వారికి సహకరిస్తూ..రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఎరువుల అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉద్యాన పంటలు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు



**ములుగు ప్రతినిధి - తాడ్వాయి,జులై 01(జనంసాక్షి):** ఉద్యాన శాఖ మరియు కెవెన్ బయోసైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ వారి అనుబంధంతో నార్లాపూర్ గ్రామము, తాడ్వాయి మండలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం మరియు సబ్సిడీ వివరాల గురించి జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు గ్రామ రైతులకు క్లుప్తంగా వివరించి, ఒక మనిషి ప్రతిరోజు జీవించడానికి ఫామ్ ఆయిల్ తోడ్పడుతుందని రాష్ట్రంలో మనం వాడుకోవడానికి సరిపడా నూనె ఉత్పత్తి లేదు. భారతదేశంలో 97 లక్షల టన్నుల పామ్ ఆయిల్ ఉత్పత్తి కాగా 259 లక్షల టన్నుల వినియోగం ఉంటు ంది. కావున 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇతర దేశాల నుండి నూనె దిగుమతి చేసుకుంటున్నాము. ఆ దిగుమతి తగ్గించి మన రైతులు ఆయిల్ ఫామ్ పంటలు పండించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఎక్కువ ఆదాయం పొందడానికి ఆయిల్ ఫామ్ పంట చాలా మంచిదని వివరించారు. అదేవిధంగా రైతులు పండ్లు, కూరగాయలు, సాగుచేసి ఎక్కువ లాభాలు పొందాలని ప్రభుత్వం నుండి అందించే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ ఉద్యాన అధికారి జె శ్రీకాంత్, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అనిరుద్, ఏఈఓ రాజకుమార్, రైతు లు బాబురావు, చెర్ప రవీందర్, సిద్ధిబోయిన అరుణ్, శ్రీను,వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు

## సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో
# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం




**భూపాలపల్లి,జూలై 1(జనంసాక్షి):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా భూపాల పల్లి ఏరియాలోని సింగరేణి హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించి మాట్లాడుతూ . వైద్య వృత్తి చాలా గొప్పది అని, వైద్యులు దేవునితో సమానమని, మానవాళికి పునర్జన్మ ఇవ్వడం వీరికి సాధ్యమని, వారు కొనియాడారు. కరోనా సమయంలో వైద్యులు వారి ప్రాణాలు లెక్క చేయకుండా పేషెం ట్లకు వైద్య సేవలు అందించడం చాలా అభినందనీయమని, కరోనా సమయంలో ఆక్సిజన్ సరిపోను లేక చాలామంది మృత్యువాత పడ్డారని, కానీ సింగరే ణి యాజ మాన్యం ఉద్యోగులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ఏరియా హాస్పిటల్ లోనే ఆక్సిజ న్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్యులు ఆక్సిజన్ ప్లాంట్ ను ఉపయోగిం చుకొని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ప్రాణాలు కాపాడ కలిగారని ఆయన సంతోషం వ్యక్తంచేశారు .తరువాత వైద్యుల అందరితో కలిసిజి ఎం కేక్ కట్ చేసారు. ఈ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ సురేష్ కీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కొత్తగూడెం వారు అందించిన ప్రశంస పత్రాన్ని అందజేసి శాలువా తో జిఎం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం కవీంద్ర, ఏసిఎంఓ డాక్టర్ పద్మజ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏరియా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో పాటు లైన్స్ క్లబ్‌కు
# మరింత పేరు ప్రతిష్టలు వచ్చేలా కృషి చేస్తా

- తొర్రూరు లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు డాక్టర్ రామ నరసయ్య




**తొర్రూరు, జులై 01 ( జనంసాక్షి):** సేవా కార్యక్రమాలతో పాటు లైన్స్ క్లబ్ కు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా అహర్నిశలు కృషి చేస్తానని తొర్రూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నిర్వహి ంచిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో లైన్స్ క్లబ్ అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పిన లైన్స్ క్లబ్ సీనియర్లకు జిల్లా గవర్నర్లు మాజీ అధ్యక్షులకు సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా లైన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ లైన్స్ క్లబ్‌ను మరింత బలోపేతం చేస్తూ తొర్రూరు లైన్స్ క్లబ్‌కు మరిన్ని పేరు ప్రతిష్టలు తీసుకురా వడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. మంగళవారం జాతీ య వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్యు లందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి అంతిమయాత్రలో పాల్గొన్న కోటగిరి సతీష్ గౌడ్



టేకుమట్ల జూన్ 30 (జనంసాక్షి): భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కాసగాని రమేష్ తల్లి కాసగాని రాధమ్మ మృతి చెందగా సోమవారం టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై పార్థివ దేహానికి పూలమాల వేసి అంత్యక్రియల పాల్గొని నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడారి ఓడ ఆకలి వలస!



ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి): సహారా ఎడారి ఇసుకల్లో ప్రయాణించే ఒంటె ఎడారి ఓడలకు కష్టం వచ్చి పడింది. అక్కడ వాటికి తినడానికి తిండి దొరకక పస్తులుండాల్సిన రోజులు వచ్చాయి. దీంతో వాటి పరిస్థితి అగమ్య గోచరంగా మారడంతో వాటి బాధ చూడలేక వాటి యజమానులు తెలం గాణ రాష్ట్రం వైపు వలసకు తీసుక వచ్చి ఇక్కడి అడవుల్లో వాటిని తిప్పుతున్నారు. ఇక్కడ వాటికి కొన్నిరకాల చెట్లు ఆహారంగా దొరుకుతుండడంతో అని ఇక్కడే అంటూ పల్లె ప్రాంతాల్లో నిత్యం ఆహారం కోసం వలసకు తీసుక వెళ్లడం మంగళవారం జిల్లాలోని కెరామేరి అడవుల్లో రోడ్డుపై వెళ్తున్న దృశ్యంను జనంసాక్షి తన కెమెరాలో బంధించింది.

## బంగారు గొలుసు చోరీ

బెల్లంపల్లి, జులై 1, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలోని రవీంద్ర నగర్ లో సోమవారం రాత్రి బంగారు గొలుసు చోరీ అయిందని తాళ్ల గురిజాల ఎస్సై రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రవీంద్ర నగర్ కు చెందిన గాదం శ్వేత సోమవారం రాత్రి ఇంట్లో పడుకొని ఉండగా నిద్రిస్తున్న సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడని తెలిపారు. ఆసమయంలో ఆమె భర్త రాజేందర్ డ్యూటీకి వెళ్ళినాడని, అత్తమామ ఇంటి ముందు నిద్రిస్తున్నారని వివరించారు. గాదం శ్వేత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ వివరించారు.

## డంపింగ్ యార్డు తరలించాలని వినతి



బెల్లంపల్లి, జులై 1, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలోని తాళ్ల గురిజాల ప్రా థమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఐటీడీఏ నర్సరీ మధ్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంతో నియోజకవర్గ కేంద్రానికి వచ్చే మూడు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వెంటనే అక్కడి నుంచి డంపింగ్ యార్డు తరలించాలని బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఆప్రదేశంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయ డంవల్ల ప్రజలు ఎదురుకుంటున్న ఇబ్బందులను ఆయన ఆర్డీఓ దృష్టికి తీసుకురాగా దీనికి స్పందించిన ఆర్డీఓ హరికృష్ణ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి డంపింగ్ యార్డు అక్కడి నుంచి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, నాయకులు వంగ రామన్న, సురేందర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎమ్ఈఓగా సంధ్యా రాణి



ఖానాపూర్ రూరల్ 1 జులై (జనంసాక్షి): ఖానాపూర్ మండల ఇంచార్జ్ ఎమ్ ఈ ఓ గా సంధ్యా రాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన అంకం ప్రేమ్ సాగర్ పదవి విరమణ పొందడంతో నిర్మల్ జిల్లా విద్యా ధికారి ఆదేశాల మేరకు బాధ్యతలు చెప్పటినట్లు సంధ్యా రాణి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ సిబ్బంది నూతన బాధ్యతలు చేపట్టిన సం ధ్యారాణి ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, శేఖర్, వనిత,కవిత,సిబ్బంది పాల్గొన్నారు.

# సిగాసి ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర న్యాయవిచరణ జరిపించాలి

- ఐఎఫ్టీయూ డిమాండ్




బెల్లంపల్లి, జులై 1, (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని పాశం మైలారంలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో పదుల సంఖ్యలో కార్మికులు మరణించడం అనేక మంది తీవ్ర క్షతగాత్రులైన సంఘటనపై సమగ్ర న్యాయచారణ జరిపించాలని ఐఎఫ్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, ఈ దుర్ఘటనకు ఫ్యాక్టరీలో తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం, లేబర్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ లేకపోవడం వలన జరిగిందని వారు అభిప్రాయపడ్డారు. మరణించిన, క్షతగాత్రులైన కార్మిక కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని కూడా డిమాండ్ చేశారు. సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తక్షణమే ప్రాసిక్యూట్ చేసి, సెక్షన్ 304 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లిస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని, తీవ్రంగా క్షత గాత్రులైన కార్మికులకు ఒకరికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని ప్రభుత్వ పరివేక్షణలో యాజమాన్యం , ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారు(కార్మికులు) సంపూర్ణంగా కోరుకునే వరకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి చాంద్ పాషా, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్, సులబ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కనకయ్య, గణేష్ పాల్గొన్నారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిగటిద్దాం

- 4లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం
- సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజయేందర్



బచ్చన్నపేట జులై 1 (జనంసాక్షి): ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ల రద్దును కోరుతూ ఈ నెల 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయ ప్రదం చేయాలని సీఐటీయు జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలో జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె బుక్ లెట్ ను కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారని కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాల రాయబడ్డాయన్నారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికోద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుందని కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుందని కావున కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జులై 9న దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు బచ్చన్నపేట మండలం కన్వీనర్ అన్న బోయిన రాజు.ఏసుగుల కిష్టయ్య. ఎర్ర కనకయ్య,పెంటయ్య, ఛాన్ పాషా గుండ రవి లక్ష్మీ కల్పన, పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



పరకాల, జులై 1 (జనంసాక్షి): పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల లోని నర్సరీలలో పెంచిన మొక్కలు ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి ప్రతి మొక్క బ్రతికేలా చూడాలని యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామం అంగన్వాడీ సెంటర్లో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో బాగంగా చిన్నారి చే మొక్క నాటించి పర్యావరణ పరిరక్షణ చేయాలని ఆదేశించారు.అనంతరం గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంభించి రెండు రోజుల లో మొక్కల పంపిణీ చేసి వెబ్ సైట్లో నమోదు చేయాలని, మిగతా ప్లాంటేషన్ కూడా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, అంగన్వాడీ టీచర్ ప్రవంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారంగపాణి, ఉపాధ్యాయులు బాసానిలత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగారాంలో గ్రామసభ

- అవకతవకలపై మండిపడ్డ ప్రజలు



బెల్లంపల్లి, జులై 1, (జనం సాక్షి): బెల్లంపల్లి నియోజక వర్గం నెన్నెల మండలం గంగారాం గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ ప్రత్యేక అధికారి చందన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో పంచాయ తీలోని జమ ఖర్చుల వివరాలను ప్రజల ముందు ప్రవేశపెట్టారు. పంచాయతీ జమ ఖర్చుల్లో పశువుల బంజరు దొడ్డికి సంబంధించిన డబ్బుల వివరాలు లేకపోవడంతో ప్రజలు అట్టి డబ్బుల విషయంపై ప్రశ్నించారు. మాజీ ప్రజాప్ర తినిధి భర్త సంవత్సరకాలంగా పశువుల బంజరు దొడ్డికి సంబంధించిన డబ్బుల్లో అవకతవకలకు పాల్పడ్డాడని ప్రజలు ఆరోపించారు. ఏదాది కాలం గా పంచాయతీ పరిధిలో పలు అవకతవకలకు పాల్పడ్డా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ అవకతవకలకు పాల్పడ్డ సదరు ప్రజాప్రతినిధి భర్తపై ఎంపీవోకు పిర్యాదు చేయనున్నట్టు గ్రామస్తులకు తెలపడంతో గ్రామస్తులు శాంతించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణ, అంతర్గత రోడ్ల మరమ్మత్తులపై, తాగునీటి సరఫరాపై చర్చించారు. ఈకార్యక్రమంలో గంగారాం గ్రామ కమిటీ అధ్యక్షుడు జాడి రాజ్ కుమార్, నాయకులు కస్తూరి పోశం, ఆకుదారి రాము, ఒరేం అంకులు, సౌట పర్వతాలు, హరీష్, పొలాస కృష్ణం రాజు, సల్లూరి నరేష్, మహిళ, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**చెన్నూర్ జూలై, 01(జనం సాక్షి):** పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఆశ కార్యకర్తలతో జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడి టీచర్,హెల్పర్,మినీ టీచర్స్ ను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని, 2013లో జరిగిన 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశంలో అంగన్వాడీలను కార్మికులగా గుర్తించాలని కనీస వేతనం పిఎఫ్,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐసిడిఎస్ ప్రైవేట్ ప్రైవేటీకరణ చేయకూడదని నిర్ణయించడం జరిగింది. అంగన్వాడి ఉద్యోగులకు చట్టం 1972ను వర్తింపజేయాలని 2022లో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చింది. 2024లో గుజరాత్ హైకోర్టు అంగన్వాడి టీచర్లను మూడో తరగతి హెల్పర్లను నాలుగవ తరగతి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జడ్జిమెంట్ ఇచ్చింది వీటిని అమలు చేయ్యాలని అందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీలు నిరంతరం పోరాటం చేస్తున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదు. ఐసిడిఎస్ ను సంస్థ గతం చేయాలని సుప్రీంకోర్టు కాగు నివేదిక,యూనిసెఫ్ తదితర జాతీయ అంతర్జాతీయ సంస్థలతోపాటు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కూడా నిర్ణయం చేసింది. అయినా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం యొక్క ప్రాధాన్యతను గుర్తించలేదు పైగా ఈ స్కీము పూర్తిగా వదిలించుకునే ప్రయత్నం చేస్తుంది. ప్రైవేటీకరంలో భాగంగా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ ఎం ఈ పి చట్టాన్ని తెచ్చింది.పీఎం శ్రీ మొబైల్ సెంటర్స్ తదితర విధానాలను ముందుకుచేస్తుంది. ఐసిడిఎస్ నిర్వహణ ఖర్చులో కేవలం 60 శాతం మాత్రమే రాష్ట్రాలకు చెల్లిస్తున్నది ఐసిడిఎస్ అవసరాలకు అనుగుణంగా బడ్జెట్



పెంచలేదు, ఈ చర్యలు ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే దిశగా తోడ్పడు తున్నాయి, దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం,ఆర్థిక అసమానతలు గౌరవప్రదమైన వేతనాలు లేకపోవడం రక్తహీనత, పోషకాహార లోపం తీవ్రమ వుతున్నదశలో ఐసిడిఎస్ సేవలు మరింత అవసరమని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుం.ఐసిడిఎస్‌కు నష్టం కలిగించే చర్యలు తక్షణమే ఆపాలి నిధులు పెంచి బలోపేతం చేయాలి అని ఈ సమస్యల పరి ష్కారం కోసం 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అంగ న్వాడీ టీచర్స్ హెల్పర్స్ మరియు ఆశ వర్కర్స్ అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు.దేవులవాడ సెక్టర్ ఇందిరా, అంగన్వాడీ యూని యన్ జిల్లా నాయకురాలు శ్రీలత రాజేశ్వరి, శారద, ప్రవీణ జిల్లా కమిటీ సభ్యులు సంఖ్య రవి, మాజీ జిల్లా కార్యదర్శి బోడంకి చందు జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

- మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్

**చెన్నారావుపేట, జూలై 1(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్దిదారులు త్వరగా పూర్తి చేయాలని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా పేదప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కలను నిజం చేస్తూ రూ. 5 లక్షలతో అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసిన వారికి ప్రభుత్వం దశల వారీగా బిల్లులు విడుదల చేస్తుందని లబ్దిదారులు అధికారులు సూచించిన విదంగా నాణ్యమైన ఇంటిని నిర్మిచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా పేదల పక్షపాతి అని పేదల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుం



దని రాబోవు రోజుల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాజీ ఉప సర్పంచ్ తప్పెట స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరయ్య, కమలాకర్, సాంబయ్య, బాషా, సతీష్, లింగమూర్తి, లక్ష్మణ్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

**నర్సంపేట జూలై 1 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని ఒకటో వార్డులో కారల్ మార్క్స్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఒకటవ వార్డు ఇంచార్జ్ లక్కార్స్ రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాజీ కౌన్సిలర్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎల కంటి విజయ్. నాయకులు కందికట్ల వీరేష్ .మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాను సారం నర్సంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం పార్టీని సంస్థగతంగా అభివృద్ధి చేస్తూ కమిటీలు ఎన్నిక చేయడం జరుగుతుందని అందులో భాగంగానే పార్టీలో చేరిన వారికి తగు ప్రాధాన్య తీస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు తోపాటు మౌలిక సదుపాయాలు అందించాలని ఉద్దేశంతోటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అందరూ భాగంగా కాలనీలో నూతన కమిటీఎన్నిక చేయడం



జరిగింది వారు పేర్కొన్నారు నూతన కమిటీ ఎన్నికగౌరవ అధ్యక్షులుగా కందికట్ల వీరేష్ న్యాయవాది. అధ్యక్షులు మొహమ్మద్. ఆరిఫ్ ప్రధాన కార్యదర్శి పులిపాక. రాజేష్. ఉపాధ్యక్షులు ముప్పారపు రాజేందర్. పెండ్యాల మల్లేష్ .సహాయ కార్యదర్శి పోలేపాక రాజు. మహమ్మద్ బాబా. కోశాధికారి చింతకింది ఉపేందర్. కమిటీ సభ్యులు ఈసంపల్లి మల్లేష్. గెల్ల రాజు. పులిపాక నాగరాజు. కల్లేపల్లి రాకేష్. కందికకిషన్. ఎస్కే రసూల్ .తో కూడిన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది తెలిపారు ఈ కార్యక్రమంలోగెల్ల లావణ్య రాజు చింతకింది ఉపేందర్. పోలేపాక రాజు. వేణు .కందికకిషన్ .రసూల్ కల్లేపల్లి రాకేష్. సాంబార్ రవి. శివ తదితరున్నారు

# సామాజిక సేవలకు గుర్తింపుగా సంతోష్ కుమార్‌కు సన్మానం

**నిర్మల్ రూరల్, జూలై 1(జనంసాక్షి):** సామాజిక సేవలకు గుర్తింపుగా జిల్లా కేంద్రానికి చెందిన టిడిఎ జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ కుమార్ ను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు మంగళవారం ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా ఆయను శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ సురేష్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్, వైద్యులు డాక్టర్ చక్రధారి,డాక్టర్ దామెర రాములు,డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ సుభాష్ రావు,డాక్టర్ శోభారాణి, డాక్టర్ రమణ గౌడ్,డాక్టర్ జి రమేష్, ప్రముఖ సామాజికవేత్త నేరెళ్ల హనుమంతు పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌ను ప్రారంభించిన ఎంఈఓ చిధిరాల సుధాకర్



**టేకుమట్ల జూన్ 30 (జనంసాక్షి):** టేకుమట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకుమట్ల యందుప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్యా వనరుల కేంద్రాన్ని ఎంఈఓ చిధిరాల సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెవిటి మూగ అంద విద్యార్థులు ఇతర వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థుల కోసం ఈ భవిత కేంద్రంలో ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యను అందించబడుతుంది అని, ఈ శిక్షణ కార్యక్రమం ప్రతిరోజు సోమవారం నుండి శుక్రవారం వరకు కొనసాగుతుందని తెలియజేశారు. మాటలు రాని విద్యార్థులకు స్పీచ్ తెరపి అంద విద్యార్థుల కోసం బ్రెయిలీ లిపిలో శిక్షణ ఇవ్వబడుతుంది కావున ఈ అవకాశాన్ని టేకుమట్ల మండలంలో ఉన్న విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ చిక్కుల నరేష్ ,బండి రాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకుమట్ల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎంఐ కోఆర్డినేటర్ రామకృష్ణాపూర్, టేకుమట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### పదవి విరమణ సందర్భంగా విద్యార్థులకు

## కంపాక్స్ ప్లేట్స్ పంపిణీ చేసిన స్కూల్

- అసిస్టెంట్ మొండయ్య



**టేకుమట్ల,జూన్ 30(జనంసాక్షి):** టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా సోషల్ సబ్జెక్టు బోధించి విద్యార్థులకు మంచి విద్యను అందించి పదవి విరమణ గుర్తింపుగా పెనాల మొండయ్య పదవి విరమణ సందర్భంగా, విద్యార్థులకు పది వేల రూపాయలు విలువగల రాయల్ అట్లాస్,ప్రైమరీ విద్యార్థులకు కంపాస్ బాక్సులు, అంగన్ వాడి పిల్లలకు స్లేట్స్ అందించి తన ఉదారతను చాటుకున్నారు విద్యార్థులు ముందు మంచి విద్యల అభ్యసించి ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు వేణు, వరప్రసాద్, సుధాకర్,సతీష్,సదయ్య,రమేష్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు హరికృష్ణ పాల్గొన్నారు.

## వితంతు పెన్షన్ ఇవ్వాలని వినతి



**నడికూడ, జూలై 1 (జనంసాక్షి):** భర్త, కుమారుడు చనిపోయి ఆదరణ లేక ఒంటరిగా మిగిలానని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన వీర్ల సుజాత అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకున్నారు. మంగళవారం రోజున రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకు లు పర్నెం తిరుపతిరెడ్డి సహాయంతో హైదరాబాద్ ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ఆమె వినతి పత్రాన్ని అందించారు. ఐదు సంవత్సరాల క్రితం భర్త రాజమౌళి మరణించగా, ఇటీవల గ్రామ ఊర చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి కుమారుడు ప్రమాదవశాత్తు మరణించారని, నా అనే వాళ్ళు లేక ఒంటరిగా మిగిలా నని తనకు ప్రభుత్వం వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ అధికారులు వీర్ల సుజాతకు వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు పర్నెం తిరుపతిరెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

- మండల విద్యాశాఖ అధికారిని సరళ



**చెన్నారావుపేట, జులై 1 (జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనలను అందించాలని మండల విద్యాశాఖ అధికారిని సరళ అన్నారు. మంగళవారం మండలంలోని బాపునగర్ ప్రాథమికోన్నత పాఠశాల, శంకరం తండా, అడ్డబాట తండా ప్రాథమిక పాఠశాలలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను అందించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రతిరోజు విధిగా మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

### జులై 4న జరిగే బహిరంగ
## సభకు విజయవంతం చేయాలి



**పర్వతగిరి జులై 01: (జనంసాక్షి):** జూలై 4న ఎల్బీ స్టేడియంలో జరుగు స మావేశానికి 15 వేల మందితో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్ష తన గ్రామ స్థాయి నాయకుల చేత నిర్వహించే బహిరంగసభకు మన శాసన సభ్యులు కెఆర్ నాగరాజు న్యాయకత్వంలో పర్వతగి రి మండలంలో 33గ్రా మాలకు సబంధించిన గ్రామ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘల నాయకులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ, ఎస్సి, ఎస్టీ, బిసి సంఘల నాయకులు, ప్యాక్స్ చెర్మెన్లు,డైరెక్టర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు,జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు మరియు సోషల్ మీడియా కోర్డినేటర్లు బహిరంగ సభకు విచ్చేసి విజయవ ంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్.

## సిపిఐ మండల 4వ మహాసభ విజయవంతం




**నెరడిగొండ జులై1 (జనంసాక్షి):** కార్మికులకు కర్షకులకు సిపిఐ నాయకులకు పిలుపు మేరకు మంగళవారం రోజున ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ మండల ఆహాసభనుఏర్పాటు చేశారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమా వేశాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని కార్మిక సంఘాల నాయకులు ప్రజా సం ఘాల నాయకులు ఏఐటీయూసీ కార్యకర్తలు అందరూ సమావేశానికి వచ్చి విజయవంతం చేశారు.ఇచ్చోడ సిపిఐ. మండల కార్యదర్శి కల్లపెల్లి గంగయ్య సభనుద్దేశించి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాట్లాడారు. .ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీపీఐ మండల కమిటీ కార్మిక సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ వెరిఫికేషన్ టీం తనిఖీ



**శాయంపేట, జూలై 1 (జనంసాక్షి):** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025లో భాగంగా స్వచ్ఛతపై గ్రామాల్లో ర్యాంకింగ్ ఇవ్వడానికి సెంట్రల్ గవర్నమెంట్ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా , వెరిఫికేషన్ టీము శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి, నర్సింహులపల్లి ,అరెపల్లి గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో ఉన్నటువంటి తడి ,పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్ ,గ్రామపంచాయతీలో పనితీరు , మరుగుదొడ్ల నిర్వహణ ,సోక్పిట్ , సామాజిక తనిఖీలు నిర్వహించి, గ్రామాల్లో పరిశుభ్రత ఎలా ఉంది అనేదానిపై తనిఖీ చేయడం జరిగిందని ఎంపీడీవో పణి చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ , ఫణి చంద్ర , ఎంపిఓ రంజిత్ , ఏపీఓ అనిత , గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ కన్సల్టెంట్ సంపత్ కుమార్ , ఎస్ ఎస్జిటీం సభ్యులు రాజు, కారోబార్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**సారంగాపూర్,జూలై1(జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హై స్కూల్లో 1989-1990 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళ వారం కరుణాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 35 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానిం చారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు.పూ ర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.

# ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడీఏకు ఘన సన్మానం



**పరకాల, జూలై 1 (జనంసాక్షి):** పరకాల పరిధిలోని ఎరువులు పురుగు మందులు, విత్తనాలు డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో పరకాల ఏడిఏ పదవి విరమణ కార్యక్రమాన్ని పరకాల స్వర్ణ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండె వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ జిల్లా ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు,వరంగల్ జెడిఎ అనురాధ ముఖ్య అతిథిగా పాల్గొని పరకాల ఏడిఏ పదవి విరమణ పొందిన వంగ రవీందర్ ను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా వ్యవసాయ అధికారిగా రైతులకు సేవలందించి పరకాల ఏడిఏ గా పదవి విరమణ పొందిన వారి సేవలు మరువలేనివని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యవసాయ అధికారులు, పరకాల మండల పరిధిలోని పరకాల ,ఆత్మకూరు, నడికూడ, దామెర, శాయంపేట మండలాల వ్యాపారస్తులు ఏడిఏ ని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏడిఏ రవీందర్ మాట్లాడుతూ 33 సంవత్సరాల తన సుదీర్ఘ వ్యవసాయ అధికారి ప్రయాణంలో పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తన డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ పదవి విరమణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు అన్ని మండలాల అధ్యక్షులు గండె వెంకటేశ్వర్లు, అశోక్,రమేష్,రవితేజ,మల్లికార్జున్, కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన అధికారులకు వ్యాపారస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా సాయి భోజన్




**బెల్లంపల్లి, జూలై 1, (జనంసాక్షి):** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రివిద్య, త్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల రాజేశ్వరి సేవకులు పోతురాజుల తిరుపతి, ఇగురపు భాస్కర్, రవళి, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 99592 69975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

### ఎస్పీఆర్ పాఠశాలలో
# ఘనంగా డాక్టర్ దినోత్సవం




**జనగామ ప్రతినిధి, జూలై 1(జనంసాక్షి):** స్థానిక ఎస్పీఆర్ పాఠశాలలో డాక్టర్ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మాచర్ల బిక్షపతి హాజరయ్యారు. అలాగే ఎస్పీఆర్ పూర్వ విద్యార్థులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ అనూష ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి, పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా ఘన సన్మానం పొందారు. ఈ సందర్భంగా డా. బిక్షపతి మాట్లాడుతూ, డాక్టర్లు ఎన్నో ప్రాణాలను కాపాడే దేవదూతలుగా నిలుస్తున్నారు. వారు తమ జీవితాన్ని పణంగా పెట్టి లక్షల మందిని రక్షిస్తున్నారన్నారు. డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ, నాకు ఈ స్థాయికి రావడానికి ఎస్పీఆర్ పాఠశాల వేసిన బలమైన పునాది ఎంతో దోహదపడింది. ఇక్కడి విద్యా విధానం వల్లే నా లక్ష్యాన్ని సాధించగలిగాను అని అన్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ ఈ పాఠశాల ఫౌండేషన్ ఎంతో గొప్పది. రేపటి మీరంతా కూడా ఇలాగే ఈ వేదికపై సన్మానం పొందే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను. చదువు అనేది ఆటలా నేర్చుకుంటే అది జీవితాంతం గుర్తుండిపోతుంది, అని విద్యార్థులకు సూచనలు చేశారు. అంతేకాక, పాఠశాల కరస్పాండెంట్ కీర్తి వీరేందర్ మాట్లాడుతూ, డాక్టర్ల సేవలు ఎనలేనివి. వారు సమాజానికి అందించే సేవలు అమూల్యమైనవే. అన్ని డాక్టర్లకు డాక్టర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపింది.

## డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

- కమిషనర్తో కలిసి పోతన జంక్షన్ బీట్ బజార్ ప్రాంతంలో పరిశీలన



**వరంగల్ ఎంజీఎం, జూలై 1(జనంసాక్షి):** డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేప ట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్తో కలిసి వరంగల్ ప్రాంతంలోని పోతన జంక్షన్ బీట్ బజార్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోతన జంక్షన్ ప్రాంతంలో గల 12 మోర్ల జంక్షన్ ను విస్తరించాలని బీట్ బజార్లో కల్వర్టు నిర్మిం చాలని 12 మోరీల వరకు డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు .నవీన్ థియేటర్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను మేయర్ కమిషనర్లు పరిశీలి ంచారు. ఇదే ప్రాంతంలో చేతి పంపు పనిచేయడం లేదని స్థానికుల ఫిర్యా దు మేరకు మరమత్తులు చేయించాలని మేయర్ ఇంజనీరింగ్ అధికా రుల ను ఆదేశించారు.డ్రైనేజ్ ఔట్ ఫ్లో బయటకు వెళ్ళేలా చూడాలని వర్షా కాల ం నేపథ్యం లో డ్రైన్ ను ఎప్పటికపుడు క్లీన్ గా ఉంచుతూ, వర్షం నీరు సు లువుగా వెళ్లిపోయేలా ఉండాలన్నారు వర్షపు నీరు నిలువ ఉండకుండా లెవె ల్స్ సరి చూడాలని బీట్ బజార్ ప్రాంతంలో డ్రైన్ సమస్యను పరిష్కరించాలని మేయర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ లు శ్రీనివాస్, రవి కుమార్, ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, టిపిఎస్లు యెర్రాద్ అనిల్ డిఈరాజ్ కుమార్, ఏఈలు రాగి శ్రీకాంత్, హబీబ్ శానిటరీ ఇన్స్పె క్టర్ శ్యామ్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడు భగవంతుడితో సమానం

- వైద్యో నారాయణో హరి
- మాజీ ఎంపీపీ నునవత్ రమేష్ నాయుక్



**మహబూబాబాద్ ప్రతినిధి, జులై 1(జనంసాక్షి):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వర్తిస్తున్న వైద్యులను కలిసి శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి వారిని అభినందిస్తూ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారిని పరామర్శించిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యో నారాయణో హరిః వైద్యుడు భగవంతుడితో సమానమని ఈ మాట మన పెద్దలు ఏనాడో చెప్పారు. అందుకే మన సమాజం డాక్టర్లకు ఉన్నత స్థానం ఇచ్చిందని తమ జీవితంలో ఎవరికీ చెప్పని చెప్పుకోలేని వాటిని డాక్టర్లకే చెపుతారు రోగి తనకు పరిచయమే లేని వ్యక్తికి తన శరీరాన్ని అప్పగించి శస్త్రచికిత్స చేయమని అడుగుతారు పవిత్రమైన వైద్య వృత్తి తమ వృత్తితో ప్రపంచానికి మేలు చేసిన డాక్టర్లందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ అంటే పునర్జన్మ ప్రసాదించే దేవుడు అని ఇప్పటికీ ఎంతో మంది నమ్ముతున్నారని దానికి తగ్గట్టే ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది డాక్టర్లు తమ సేవలతో ప్రజల మనసులను గెలుచుకు ంటున్నారని ఇటీవల వైద్యాన్ని ఒక ఆదాయ వనరుగా చూడటం పెరిగిపో యింది. అది మారాలని డాక్టర్లు రోగులతోతమ బంధాన్ని మరింత మెరుగు పరుచుకోవాలని అన్నారు.మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న కొర్నె కుమారస్వామి ముత్యం రవి మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ టౌన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ బాలునాయక్ వాంకుడోత్ చందు బానోతు హరినాయక్ దారావతు మంజ రమేష్ పాల్గొన్నారు.

# గులాబీ సైన్యం గెలుపు గుర్రాల కోసం సైనికుల పనిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
- మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ దే





**వరంగల్ ప్రతినిధి, జూలై 1 (జనంసాక్షి):** అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవలు అదిస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపించడానికి గెలుపు గుర్రాల కోసం సన్నద్ధమవుతున్న కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం దుగ్గొడి మండలం గిర్నిబావిలో జి ఆర్ బి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలోనాచినపల్లి మాజీ సర్పంచ్ పెండ్యాల మమత రాజు, గుడిమహేశ్వరం,మాజీ సర్పంచ్ ఆడుపా సుధాకర్‌తో పాటు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ శాసనస భ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దుగ్గొండి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అని మాజీ ఎమ్మెల్యే పెద్ది ప్రకటించారు. గ్రామాలలో మనం చేసినా అభివృద్దే మనల్ని గెలిపిస్తుందని తెలిపారు. కెసిఆర్ ఆశీస్సులతో నేను శాసన సభ్యుడిగ ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే ఈరోజు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నయని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం19 నెలలు గడుస్తున్న గెలిచిన శాసనస భ్యులు ఈ మండల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని ప్రశ్నించారు.నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఈ మండలానికి తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా రైతులకు కోట్లాది రూపాయల పంట నష్టపరిహారం అందించిన ఘనత బిఆర్ఎస్ దేనిని ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని, అనేక వాగ్దానాలతో ప్రభుత్వం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచిందని హామీలను విస్మరించిందని పాలకుల తీరుపై ఘాటుగా విమర్శించారు. గ్రామాలలో పారిశుధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్న , ఈ ప్రభుత్వం గ్రామాలకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు.ఆరు గ్యారెంటీలు 420 హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గ్రామాలలో ప్రజలు నిలదీయాలని తెలిపారు. మహిళలకు ,యువకులకు,విద్యార్థులకు నిరుద్యోగులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలు అమలు చేసిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ఓట్లు అడగాలని ప్రశ్నించారు.దుగ్గొండి మండల కార్యకర్తల ఉత్సవాన్ని చూస్తుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ సైన్యం అభ్యర్థులను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు, సుకినె రాజేశ్వర్ రావు నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, సొసైటీ చైర్మన్ చైర్మన్ లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ పాల్గొన్నారు.

### జులై 7న మందకృష్ణ
## మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని



**పర్వతగిరి జూలై 01(జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించగా దీనికి ముఖ్య అతి థులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు పర్వతగిరి మండల ఇంచార్జి గోలి సుధాకర్ మాదిగ హాజరై మాట్లాడడం జరిగింది ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31 వ సంవత్స రంలో అడుగుపెడుతున్న సందర్భంగా జులై 7న ఘనంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలని మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం ఘనంగా నిర్వహిం చాలని పిలుపునివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలోజిల్లా ధర్మయ్య మాదిగ ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి బొట్ల కనకరాజు మాదిగ బొట్ల క్రిష్టయ్య మాదిగ బరిగెల వెంకన్న మాదిగ హర్షం దర్గా స్వామి మాదిగ కాసర్ల రాములు మాదిగ బొట్ల వెంకన్న మాదిగ జిల్లా రమేష్ మాదిగ చిన్న పెల్లి ఎల్లయ్య మాదిగ చిన్న పెల్లి శ్రీనివాస మాదిగ హర్షం కుమారస్వావి హర్షం పాల్గొన్నారు.

# రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా తప్పదు

- వాడిన టీ కప్పులు చెత్త రోడ్డుపైన వేసినందుకు రూ.10 పెనాల్టీ



**వరంగల్ ఎంజీఎం, జూలై 1(జనంసాక్షి):** రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా తప్పదని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హెచ్చరించారు.మంగళవారం క్షేత్రస్థా యి సానిటేషన్ పర్యటనలో భాగంగా ఏనుగుల గడ్డ ప్రాంతంలో టీ షాపు నిర్వా హకుడు వాడిన టీ కప్పులతో పాటు చెత్తను రోడ్డుపై వేయడంతో ఆగ్రహిం చిన కమిషనర్ షాపు నిర్వాహకుడికి రూ. 10 వేలు పెనాల్టీ విధించాలని ఆదేశించిన నేపథ్యంలో అధికారులు జరిమాన విధించి వసూలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని షాపు నిర్వాహకులు వారి దుకాణాల నుండి వచ్చే చెత్తను కార్పొరేషన్ నుండి వచ్చే చెత్త తరలింపు వాహ నాలకు మాత్రమే అందజేయాలని దుకాణ దారులు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకొని అందులోనే. వేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలని ఇష్టానుసారంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లమీద వేస్తే జరిమానాలు విధించడం జరుగు తుందని నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగు తుందని పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా నగర వాసులు వివిధ దుకాణ దారుడు బల్దియాకు సహకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

## సామాజిక సేవలకు గుర్తింపుగా సంతోష్ కుమార్‌కు సన్మానం



**నిర్మల్ రూరల్, జూలై 1(జనంసాక్షి):** సామాజిక సేవలకు గుర్తింపుగా జిల్లా కేంద్రానికి చెందిన టి డి ఏ జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ కుమార్ ను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయను శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ సురేష్,ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్,వైద్యులు డాక్టర్ చక్రధారి,డాక్టర్ దామెర రాములు,డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ సుభాష్ రావు,డాక్టర్ శోభారాణి,డాక్టర్ రమణ గౌడ్,డాక్టర్ జి రమేష్, ప్రముఖ సామాజికవేత్త నేరెళ్ల హనుమంతు, పాల్గొన్నారు

# దుర్వాసనతో కోడిగుడ్లు



**కోటపల్లి జూలై 1 (జనంసాక్షి):** కోటపల్లి మండలంలో పంగిడిసోమారం గ్రామంలో ఆహారంలో భాగంగా కోడిగుడ్లను పంపిణీ చేశారు అయితే కోడిగుడ్ల కుళ్ళిపోయి ఆకుపచ్చ రంగులోకి మారిపోయి దుర్వాసన వస్తుంది దుర్వాసన వస్తుంది ఆసిఫ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఉదయం చిన్నారులకు పౌష్టికా హారంలో భాగంగా కోడిగుడ్లను పంపిణీ చేశారు పౌష్టికాహారం అంటూ కుళ్ళిపోయిన కోడి గుడ్లు ఇస్తూ చిన్నారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారంటూ స్థానికులు తీవ్రంగా మండిపడ్డారు ఫలంగా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు స్పందించి అంగన్వాడి కేంద్ర నిర్వాహకుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చిన్నారులకు పంపిణీ చేసే ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు ఆహారంపట్ల అంగన్వాడీ కేంద్రంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మరిపెడలో ఘనంగా వనజీవి రామయ్య జయంతి




**మరిపెడ జులై 1(జనంసాక్షి):** మరిపెడ ఉన్నత పాఠశాలలో వనజీవి రామయ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మామిడి మొక్కలు నాటారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య జీవితం ఆదర్శనీయమైనదని, మార్గదర్శకమైనదని భావితరాల వారు వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని కోరనైనది. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్ మాట్లాడుతూ వనజీవి రామయ్య తన జీవితకాలంలో కోటిపైగా మొక్కలు నాటి పర్యావ రణాన్ని కాపాడడానికి తను చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు దోమకొండ శ్రీశైలం మాట్లాడుతూ దరిపల్లి రామయ్య గారి అడుగుజాడల్లో నడుస్తూ రామయ్య ఆశయాలను, లక్ష్యాలను తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదంపై
# సమగ్ర నాయవిచారణ జరిపించాలి




**నల్లబెల్లి, జూలై 01 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా పాశం మైలారం సిగాసి కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర నాయ విచారణ జరిపించాలని ఐఎఫ్టియు నర్సంపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నర్సంపేట ఏరియా కమిటీ అధ్యక్షుడు బరిగెల కుమార్, జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్ మాట్లాడుతూ కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదానికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యంపై సెక్షన్ 304 కింద క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన ఒక్కొక్క కార్మికునికి రూ.కోటి, అలాగే తీవ్రంగా గాయపడ్డ కార్మికునికి రూ. 50 లక్షలు చొప్పున నష్టపరిహారాన్ని అందించాలన్నారు. క్షతగాత్రులకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందేలా యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు పెసరి కుమార్, చెనమల్ల మొగిలి, కోడూరి రాజు, కోడూరి లింగం, మెరుగు మల్లయ్య, కందకట్ల మురళి, కుసుంబా రాజేందర్, కావటి శ్రీను పాల్గొన్నారు.

# రోడ్డుపై నాటు వేసి నిరసన



**బెల్లంపల్లి, జూలై 1, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పొట్యాలకు వెళ్లే దారి బురదమయం అయి కనీసం కాలి నడక కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పొట్యాల గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎన్ని సార్లు వేడుకున్నా ఫలితం లేకపోవడంతో మంగళవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా నెన్నెల మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు అంగళి శేఖర్ మాట్లాడుతూ పొత్యాల గ్రామంలో రోడ్లపై బురద పేరుకు పోయి కనీసం కాలి నడక కూడా కష్టమైతుందని అన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు, జబ్బు పడిన వారు రోడ్డుపై నడిచే పరిస్థితి లేదని అన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో నిరసనగా రోడ్డు నాటు వేశామని అన్నారు. ఈకార్యక్రమంలో నెన్నెల మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు ఠాకూర్ శైలెందర్ సింగ్, ఎస్సి మోర్చా అధ్యక్షుడు నల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులు బొర్రెల మోహన్, కొడిపె మహేందర్, సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య..!

- అక్రమ సంబంధమే కారణం..?
- పోలీసుల విచారణ




**పెంచికల్ పేట్ జూలై 1 (జనంసాక్షి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం కొండపల్లి గ్రామంలో యువకుడి దారుణ హత్య జరిగింది. సోమవారం రాత్రి గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ దీకొండ శ్రీధర్ చారి (25)ని అదే గ్రామానికి చెందిన పొట్టే రాజన్న గొడ్డలితో దారుణంగా నరికి చంపారు. ఎలక్ట్రీషియన్ శ్రీధర్ చారి కొండపల్లి గ్రామానికి చెందిన పొట్టే రాజన్న భార్యతో గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తు న్నారు. దీంతో గత సంవత్సరం గ్రామ పెద్దలు, పోలీసుల సమక్షంలో పంచా యతీలు సైతం నిర్వహించారు. అయినప్పటికీ గ్రామంలో ఎలక్ట్రిషన్గా పనిచేస్తున్న దీకొండ శ్రీధర్చారి సోమవారం రాత్రి రాజన్న ఇంట్లో ఉండగా పక్క ప్లాన్ ప్రకారం రాజన్న ఇంటికి చేరుకొని విచక్షణ రహితంగా గొడ్డ లితో దాడి చేసి హత మార్చారు. అనంతరం అదే రాత్రి పెంచికల్పేట్ పోలీ స్ స్టేషన్ కి వెళ్లి లొంగిపోయారు. దీంతో కాగజ్ జ్ నగర్ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పెంచికల్పేట్ సబ్ ఇన్స్పెక్టర్ కొమురయ్యలు శ్రీధర్ చారి హత్యకు దారి తీసిన విషయాలపై విచారణ చేస్తున్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ



**ములుగు ప్రతినిధి,జూలై 01(జనంసాక్షి):** ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ నియామకం చేసి నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా పని చేసిన జి పాణిని గత నెల 16న ఏసీబీ అధికారులు కస్ట డికి తీసుకో వడంతో జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టుకు ఖాళీ ఏర్పడిం దని, ఈ సందర్భంలో హనుమకొండలో జిల్లా విద్యా శాఖ అధికారిగా పని చేస్తున్నడి వాసంతికి బాధ్యతలు అప్పగించగా ఆమె విధులలో చేరకపో వడం తో జిల్లా ఇంటర్మీడి యట్ విద్యా శాఖ అధికారిగా పనిచేస్తున్న దురి శెట్టి చంద్రకళకు ములుగు జిల్లా విద్యాశాఖ అదనపు బాధ్యతలు అప్పగిం చినట్లు ఆయన తెలిపారు.

## ఏరియా సింగరేణి గనుల బొగ్గు ఉత్పత్తి 89 శాతం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు గనులు జూన్ నెలలో 89 శాతం ఉత్పత్తి సాధించాయని ఏరియా జిఎం శ్రీనివాస్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూన్ నెలలో సాధించిన ఉత్పత్తి గణాంక వివరాలలో భాగంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ జూన్ నెలలో భూగర్భ గనుల బొగ్గు ఉత్పత్తి లక్ష్య 38 వేల టన్నులకు గాను లక్ష 9వేల టన్నుల ఉత్పత్తి తో 79శాతం , ఉపరితల గనులు 4 లక్షల 15 వేల టన్నులకు 3లక్షల 80 వేల టన్నులతో 92 శాతం ఉత్పత్తి సాధించాయన్నారు. ఏరియా ఉపరితల గనులలో 66శాతం ఓబీ వెలికితీయడం జరిగిందని, రోడ్ ,రైలు ద్వారా 4లక్షల 75 వేల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, డీజీఎంలు అనిల్ కుమార్, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్ పి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఘనంగా వైద్యుల దినోత్సవం



**నిర్మల్ రూరల్,జూలై 1(జనంసాక్షి):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ గోపాల్ సింగ్ మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ వృత్తి అత్యంత విలువైనదని, బాధ్యతాయుతంగా రోగులకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి డాక్టర్ పై ఉందని ఆయన తెలిపారు..ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని విధాల వైద్య సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు.ఇకనుండి ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు ఔషధ సేవలు అందుబాటులో ఉంటా యని ఆయన తెలిపారు.అనంతరం వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఒరుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైద్యుల దినోత్సవం జరుపుకోవడం చాలా అభినందనీయమని ఆయన తెలిపారు. జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు కావడం,వివిధ ప్రాంతాల విద్యార్థులకు అందుబాటులో ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ సందర్భంగా వైద్యులు కేక్ ను కట్ చేసి వైద్యులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అదనపు సూపరిడెంట్లు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ విశ్వనాథ్,ఆర్ఎంవో డాక్టర్ సమత, డాక్టర్ గణేష్,డాక్టర్ రవి కుమార్,డాక్టర్ అమీనా బేగం, నర్సింగ్ సూపరిడెంట్ విజయలక్ష్మి,పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ పొలం బాట



**గణపురం, జూలై 01( జనంసాక్షి):** మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. విద్యుత్ శాఖ – పొలంబాట అనే కార్యక్రమాన్ని, రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ హాజరై ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఎస్ఈ మాట్లాడుతూ వంగిన స్తంభాలను సరి చేయడం విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు మార్చడం కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న లూజు లైన్లను సరి చేయడం మొదలగునవి చేస్తామని ఆయన అన్నారు. విద్యుత్ వినియోగదారులు రైతు సోదరులకు బట్టలు ఆరేసుకునే దండానికి జిఐవైర్ వాడకూడదు, జిఐవైర్ వాడడం వలన ఎలక్ట్రిక్ షాక్కి గురి కావడం జరుగుతోంది .సర్వీస్ వైర్ లో జాయింట్స్ లేకుంట చూసుకోవాలి. సర్వీస్ వైర్స్ జాయింట్స్ ఉండడం వలన షాక్కి గురి కావడం జరుగుతుందని అన్నారు.అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని, రైతులు భద్రత సూత్రాలను విద్యుత్ పొదుపు పాటించాలని కోరారు. ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని కోరుతు, ప్రయోగాత్మకంగా వారికి కెపాసిటరును మోటర్ దగ్గర అమర్చి చూపించి తగ్గిన కరెంటు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ శాఖా పనితీరు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రైతులు తమ యొక్క సమస్యలను అధికారుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ మల్లూర్ , డిఈ టెక్నికల్ భూపాలపల్లి వెంకటేశం గారు, స్థానిక వెంకట రమణ, సబ్ ఇంజనీర్ రజినీకాంత్ విద్యుత్ శాఖ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

### దేశమంతటా ఒకేరోజు

# శీతల పండుగ జరుపుకోవాలి

**– బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి, రాంబాబు నాయక్**



**మహబూబాబాద్ ప్రతినిధి, జూలై 1 (జనంసాక్షి):** బంజారా (లంబాడీ) గిరిజ నులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్ల భవాని (దాటుడు) పండుగను వేరు వేరు తేదీల్లో కాకుండా ఒకేసారి ఈ నెల 8న మంగళవారం రోజున జరుపుకుని జాతి ఐక్యతను చాటలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రాంబాబు నాయక్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అని గిరిజనుల కట్టు బొట్టు వేశధారణ ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనవని పండుగ సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందన్నా ఆచరమని ఏడు గురు అమ్మవార్లు కాళీక మాత, తులజ భవానీ, మేరమ్మ యాడి (జగదాం బమాత) సీతమ్మ మాత, మంత్రాల్ మాత, హింగ్లాజ్ మాత. ద్వాల్ అంగల్ యాడిలను కొలువు దీర్చే ప్రజలు పంట పైరు పశువు, సంపద ఆరోగ్యంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆషాడమాసం శుక్లపక్షం మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతిశోభ ఉట్టిపడేలా సీత్ల పండుగను జరుపుకోవడం అనవాయితీగా వస్తుందని వారు తెలిపారు.

## కడుపునొప్పి భరించలేక మహిళా ఆత్మహత్య

**రేగొండ,జూలై01(జనంసాక్షి):** కడుపునొప్పి భరించలేక ఎలుకల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన పోలుదాసరి రేణుక(49) గత కొద్ది రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతుంది. బాధ భరించలేక గత నెల 24న సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఇంట్లో ఎలుకల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు పరకాలలోని ఓ హాస్పటల్కు తరలించారు. మరుసటి రోజు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సలహామేరకు గత నెల 26న హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.కాగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 6:36 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు రాజు,భర్త ఓదెల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

## అక్రమంగా మద్యం సరఫరా చేస్తే చర్యలు

- రూ.68 వేల దేశీదారు మద్యం స్వాధీనం
- ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జూలై 1 (జనంసాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మహారాష్ట్ర నుంచి అక్రమంగా రవాన అవుతున్న దేశదారు మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణానికి మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా నుంచి కారులో కౌటాల మండల కేంద్రానికి చెందిన దుర్గం సాయి అనే వ్యక్తి అక్రమంగా రవాణా చేస్తున్న 17 దేశదారు కాటన్ లను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. తమకు అందిన ముందస్తు సమాచారం మేరకు కాగజ్నగర్ పట్టణ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా రవాణా చేస్తు న్న ఈ దేశదారు మద్యం సరుకును స్వాధీన పరుచుకుని, దేశ దారును అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి దుర్గం సాయి పై కేసు నమోదు చేసినట్లు కాగజ్ నగర్ ప్రొహిబిషన్ .ఎక్సైజ్ సీఐ సి.ఐ వి.రవి తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ లోబా నంద్, కానిస్టేబుల్లో రాజుకు మార్, హుస్సేన్, మండల్ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి



**తొర్రూరు, జూలై 1 (జనంసాక్షి):** విద్యుదాఘాతంతో గొర్రెలు మృత్యువాత పడిన ఘటన మంగళవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన ఎద్దు బాలయ్య తన గొర్రెలను మేపేందుకు వ్యవసాయ క్షేత్రానికి తీసుకు వెళ్లాడు. గొర్రెలు మేత మేసే క్రమంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వైర్లకు తగిలి షాక్ కు గురై మూడు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ రూ. 40 వేల వరకు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వాపోయారు. ఘటనాస్థలికి పశు వైద్య సిబ్బంది చేరుకొని పంచనామా నిర్వహించారు.

## ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభం



**ములుగు,వెంకటాపూర్,జూలై01(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కొరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో ఇందిరమ్మ పనులను ప్రతిష్టాపకంగా మంగళవారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు నల్లగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు మోరే లింగస్వామి మరియు ఇందిరమ్మల కమిటీ సభ్యులు మరియు స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామ కమిటీ అధ్యక్షుడు మోరే లింగస్వామి మాట్లాడుతూ పేదలకు ఇల్లు రావడం చాలా సంతోషకరమైన విషయం అని త్వరలో 20 నుంచి 30 ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరడం జరిగిందనీ,పేదల పక్షంగా నిలబడే మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు, మోరే లింగస్వామి,బల్ల చంద్రయ్య,బండి రాజయ్య,బండి సాంబయ్య,ఇటికాల రమేష్ పాల్గొన్నారు.

## సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

- ఎస్.ఆర్.కె పాఠశాలలో ఘనంగా వైద్యుల దినోత్సవం



**భీమదేవరపల్లి,జూలై 01(జనంసాక్షి):** వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముల్కనూర్‌లోని ఎస్.ఆర్.కె స్కూల్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వైద్యుల సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేకంగా స్కిట్ ప్రదర్శించారు. వైద్యుల సేవా ధర్మం, సమాజ ంలో వారి బాధ్యతలపై ఈ ప్రదర్శన స్పష్టమైన అవగాహన కలిగించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ కాశిరెడ్డి ఆదిరెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.వైద్యుల సేవలు ఎంత విలువైనవో వివరిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించేలా విద్యార్థులకు పలు సూచన లు చేశారు. అలాగే వ్యక్తిగత శుభ్రత, పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్యుల దినోత్సవాన్ని విద్యార్థులకు అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో నిర్వహించిన పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యులు... కనిపించే దేవుళ్ళు

- కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



**భీమదేవరపల్లి,జూలై01(జనంసాక్షి):** వైద్యులు కనిపించే దేవుళ్ళు... ప్రస్తుత తలెత్తిన ఈ పరిస్థితులు ఈ మాటకు నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. అలాంటి వైద్యులను స్మరించుకుని, సన్మానించుకునేందుకు ఏర్పాటు చేసుకున్నదే 'డాక్టర్స్ డే'.వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో భీమదేవరపల్లి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి, సుధాకర్ హాస్పిటల్ వైద్యుడు సుధాకర్, హాస్పిటల్ వైద్యుడు స్వామిరావు లను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జపూరి మురళి (శ్రీ మణికంఠ మెడికల్), మామిడాల రవీందర్ (రవీంద్ర మెడికల్), సుద్దాల జవహార్ (నవతా మెడికల్) , రాజు (సుశ్రుత మెడికల్) , యాదగిరి (కార్తికేయ మెడికల్), తౌటం రాజేష్ (మా సాయిదత్తమెడికల్),ఉడుత శ్రీనాథ్ (స్వస్తిక్ జనరిక్ ఫార్మసీ) పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి నేతల పరామర్శ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(జనంసాక్షి):** జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం వజినపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల లక్ష్మి(75) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ లు పరామర్శించారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ తల్లి లక్ష్మి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, సొసైటి అధ్యక్షుడు మేరుగు సారయ్య,మాజీ అధ్యక్షుడు తాళ్లపెల్లి శంకర్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీధర్ గౌడ్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలి

- ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ముత్తారం నిరుపేదల దర్నా



**పాలకుర్తి, జూలై 01(జనంసాక్షి):** నిలువ నీడలేని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా అనర్హులకు మంజూరి చేశారని డిమాండ్ చేస్తూ, మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్తారం గ్రామానికి చెందిన నిరుపేదలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షు డు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇం డ్లను మంజూరి చేశారని అన్నారు. గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరి చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. అన్ని పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలకు మంజూరి చేసు న్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వి నిరెడ్డి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేయాలని డిమాం డ్ చేశారు, అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగేశ్వరాచా రి, ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజగోపా లచారి వినతి పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాచెర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, మరళీధర్రావు, కర్ర రవీందర్, చింతకింది ఉపేందర్, ఎఫ్ఎస్సీఎస్ వైస్ చైర్మన్ వేణు, కార్ణాకర్రెడ్డి. మాజీ సర్పంచు కత్తి సైదులు, కారు పోతుల వెంకటయ్య, మహేందర్ నాయక్, ఎండి, రాజ్మామ్మద్, గాదపాక శ్రీనివాస్, వెంకట్ నాయక్, ఉన్నారు.

## మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం



**శాయంపేట, జులై 1 (జనంసాక్షి):** ఓ మహిళను అత్తవారింటి కుటుంబ సభ్యు లు మానసికంగా వేధించడంతో ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. బాధితురాలు మేనమామ గొడుగుల సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం మేనకోడలైన కోమలను రాయపర్తి గ్రామానికి చెందిన మచ్చ సైదులతో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిపించినట్లు తెలి పారు. అనారోగ్య కారణాలతో ఆయన మరణించినట్లు తెలిపారు. అప్పటి నుండి కోమల తల్లి గారి నివాసమైన శాయంపేట మండలం నేరేడు పల్లి గ్రామం లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. వివాహ సమయంలో ఇచ్చిన వరకట్నం డబ్బుల గురించి పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిం చగా, 10 లక్షల రూ, లు జనవరిలో ఇచ్చేటట్లు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఆ డబ్బులు అడిగితే కోమల ఆడబిడ్డలు వారి భర్తలు నీ భర్త చనిపోయాడు నీవు కూడా చనిపో, ఆ డబ్బులు మాకైనా మిగులుతాయి అంటూ నానా బూతులు తిట్టడంతో మనస్తాపం చెంది కోమల జూన్ 30వ, తేదీన పురుగుల మందు తాగినట్లు తెలిపారు. వెంటనే ఆమెను 108లో పరకాల లోని సివిల్ ఆస్పత్రిలో చేర్పించడం జరిగిందని తెలిపారు. మానసికంగా వేధించిన శ్రీలత, మున్న, శ్రీనివాస్, అనిల్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సుదర్శన్ తెలి పారు.అదే విధంగా వరకట్నం డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

## కొత్తకొండలో ఘోర రోడ్డుప్రమాదం

- ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం



**భీమదేవరపల్లి:జూలై01(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలం ములకనూరుజికొత్తకొండ రహదారిలో సబ్ స్టేషన్ వద్ద సమీపంలో మంగళవారం కారును బైకు ఢీకొన్న సంఘటనలో ఆళ్ల శ్రీహరి (28) మృతి చెందగా మంచిల్ల వెంకటేష్ అనే యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీహరి మంచిల్ల వెంకటేష్ అనే యువకులు వేలేరుకు వెళ్లి తిరిగి వస్తున్నారు. కొత్తకొండలోని పెట్రోల్ బంకు సమీపంలో ఎదురుగా వస్తున్న కారును అతివేగంగా ఢీ కొట్టారు.ఈ ప్రమాదంలో ఆళ్ల శ్రీహరి అక్కడికక్కడే మృతిచెందగా మంచిళ్ల వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికులు వెంటనే వెంకటేష్ ను 108లో అత్యవసర చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.సంఘటన స్థలాన్ని ఎస్సై సాయిబాబు పరిశీలించారు.శ్రీహరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూరు ఎస్సై సాయిబాబు వెల్లడించారు.

## కోటరాజబాపుపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

- రేవెల్లి నాగరాజు

**మహదేవపూర్ జూలై 1 (జనంసాక్షి):** తన తల్లిదండ్రుల నుండి వంశపార్యంపర్యంగా సంక్రమిస్తున్న భూమిని కోట రాజబాపు అనుభవిస్తుంటే బిఆర్ఎస్ నాయకుడు మెరుగు లక్ష్మణ్ రాద్ధాంతం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజన సంఘాల నాయకులు తమ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.లక్ష్మణ్ అనే వ్యక్తి ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో అర్జీ అంటూ ఫిర్యాదులు చేస్తూ అమాయక గ్రామీణ ప్రాంతాల ప్రజలను. అధికారులను ఇబ్బందులకు గురిచేస్తూ పబ్బం గడుపుతున్నాడు. మహదేవపూర్ మండలంలో మచ్చలేని ప్రజా నేత నిస్వార్థ సేవకుడు కోట రాజబాపు పై అసత్యపు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు. అలాగే అణగారిన వర్గానికి చెందిన రాజబాపు ప్రజాసేవ చేస్తూ అంచాలంచెలుగా ఎదుగుతుంటే అది చూసి ఓర్వలేని బహుజన వాదం ముసుగులో పుట్ట మధుకర్ వారి కార్యకర్తలతో ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మెరుగు లక్ష్మణ్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ముసుగు వేసుకొని బహుజనులపై ప్రతీకార చర్యలకు పాటుపడుతున్నాడు. ఇప్పటికైనా మీ వైఖరిని మార్చుకోకపోతే దళిత గిరిజ నుల ఆగ్రహానికి గురికాక తప్పదని దళిత గిరిజన నాయకులు హెచ్చరించారు. ఆయన వెంట రేవెల్లి నాగరాజు. గోరే శంకర్. ఎంలక్ష్మణ్. ఆర్ రాజు ఉన్నారు.

## రాళ్ళ వాగు వంతెన పనులు వేగ వంతం చేయాలి

- సీపీఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు



**నూగూర్ వెంకటాపురం జూలై 01(జనం సాక్షి):** వెంకటాపురం మండల పరిధిలోగల ఏదిర గ్రామపంచాయతీలోని యాకన్న గూడెం సమీపంలోని రాళ్ల వాగు వంతెన కూలిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణం నరకయాతనగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు ఏదైనా పనిమీద చర్ల నుండి భద్రాచలంలోని హాస్టళ్లకు విద్యార్థులు తీసుకొని తల్లిదండ్రులు వెళ్లాలంటే అనేక ఇక్కట్లు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక మాదిరి వర్షాలకు ఈవిధంగా ఉంటే ఇక ముందు ముందు భారీ వర్షాలు పడితే ఏ విధంగా ఉంటుందో అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా గోదావరి వరదలు వస్తే పరిస్థితి దారుణంగా ఉంటుందని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది. ప్రజల ఇక్కట్లు గుర్తించి భద్రాచలం శాసన సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగతిన సమస్య పరిష్కరించాలని కోరుతున్నా రు. అధికారులు ఎమ్మెల్యేలు చూస్తూ ఉండడం వలన ప్రజల భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. సంబంధిత ఆర్అండ్బి అధికారులను అప్రమత్త చేయకపోతే రెండు మండలాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటారని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, మంత్రి సీతక్క దృష్టికి తీసు కొని వెళ్లి అధిక నిధులు మంజూరు చేయించుకొని పనులు త్వరగతిన పూర్తి చేయాలని సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు ప్రకటనలో కోరారు.

## శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన దొమ్మటి సాంబయ్య



**పరకాల, జులై 1 (జనంసాక్షి):** పరకాల మండల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మలకపేట లో నిన్న ఆత్మహత్య చేసుకున్న పరకాల రాజుపేటకు చెందిన 10వతరగతి చదువుతున్న విద్యార్థిని ఏకు శ్రీవాణి కుటుంబాన్ని టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మంగళవారం రోజున పరామర్శించారు. ఆత్మహత్య గల కారణాలను తెలుసుకొని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్, మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్, పసుల రమేష్, మార్క రఘుపతి, నల్లెల అనిల్, మాజీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు డా,మడికొండ.శ్రీను ,బొచ్చు రవి,బొచ్చు జితేందర్,చిన్నాల గోనాద్,బొచ్చు భాస్కర్ పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి

- ఈనెల 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి
- కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్



**భూపాలపల్లి, జూలై 1 (జనంసాక్షి):** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, మిరియాల రాజిరెడ్డి, తుమ్మల రాజిరెడ్డి, చక్రపాణి, విశ్వనాధులు డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. బ్రిటిష్ కాలం నుండి 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెతో కార్మిక శక్తి ఏంటో కేంద్ర ప్రభుత్వా నికి తెలిసే విధంగా సింగరేణి సంస్థను పరిరక్షించే విధంగా జాతీయ సంఘా ల జేఏసీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, వాటిని తిప్పి కొట్టే విధంగా కార్మిక సంఘాల జేఏసీ ఏర్పడిందన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని, భూపాలపల్లి ఏరియాలోని అన్ని సంఘాల నాయకులు కార్మికులు,కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు మాతంగి రామ్ చందర్, నూకల చంద్రమౌళి, బడి తల సమ్మయ్య, పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్షణ కృషికి, అంకిత భావానికి గుర్తించి గౌరవించే రోజే డాక్టర్స్‌డే

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు





**ములుగు ప్రతినిధి,జులై 01(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో "జాతీయ డాక్టర్స్- డే" సందర్భంగా జిల్లాలోని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఆర్బి ఎస్కే టీం వైద్యులు, పల్లె దావకాన వైద్యులు మరియు ఎంసిహెచ్ వైద్యాధికారులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణ కృషికి, అంకితభావానికి గుర్తించి గౌరవించే రోజే, ఈ డాక్టర్స్ -డే అని, సమాజంలో వైద్యవృత్తికి ఎంతో గౌరవం ఉందని, ఆ గౌరవాన్ని ఇంకా పెంచాలని వైద్యులను కోరుతూ, ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాలలో నివసిస్తున్న పేద ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించి వైద్య వృత్తికి న్యాయం చేయాలని, వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా నియంత్రణలో వైద్యులు అవగాహన కార్యక్రమాలతో పాటు, మెడికల్ క్యాంపులు నిర్వర్తించి, డెంగ్యూ, మలేరియా వ్యాధులను అదుపులోకి తేవాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, రాయినిగూడెం డాక్టర్ నాగన్వేష్, ఆర్బి ఎస్కే ప్రోగ్రాం డాక్టర్స్ శ్రీనివాస్, నరహరి, మల్లికార్జున్, శ్రీలత, వెల్నెస్ సెంటర్ డాక్టర్స్ ప్రణీత్, విజయ్, నందకిషోర్ మరియు ఎంసిహెచ్ ప్రోగ్రాం డాక్టర్స్ పాల్గొన్నారు.

# సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమతత్వం

- మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు చిరంజీవి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 01(జనంసాక్షి):** సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమతత్వం అని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు తోకల చిరంజీవి మాదిగ అన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తోకల చిరంజీవి మాదిగ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణంకాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడు తూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతు వుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగిందని అన్నారు .మాదిగలకోసం ముప్పై ఏళ్లు గా జరిగిన రాజీలేని పోరాటం విజయ వంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిం చాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు చాడ ఏలీయా మాదిగ, గాదె శ్రీధర్ మాదిగ,గుర్రం నవీన్ మాదిగ, నలిమేల నాగరాజు, ఆరూరి శ్రీను, రాడపాక ఆదాము, పాల్గొన్నారు.

# ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం




**మహబూబాబాద్ బ్యూరో,జూలై 01 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రం గ్రామ పంచాయతీ నందు మంగళవారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. బయ్యారం గ్రామ సెక్రెటరీ శ్రీధర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి సారథ్యంలో నిర్వహించారు. జాబ్ మేళాలో 18 సంవ త్సరాల నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మహబూబాద్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసి, ఫెయిల్ అయి కాలిగా ఉంటున్న వాళ్లు ఇలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలి, ఉచిత హాస్టల్ వసతి, ఉచిత శిక్షణ సుమారు రెండు నెలలు ఉంటుంది. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి 100 శాతం ఉద్యోగ అవకాశాలు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తున్నాం. వివిధ రకాల శిక్షణలో మరింత నైపుణ్యం మెరుగుపరు చుకోవచ్చు. అలాగే శిక్షణ అనతరం ఎన్.ఎస్.డి.సి వారి శిక్షణ సర్టిఫికెట్ కూడా ఇస్తారు అని వివరించారు. గ్రామ సెక్రెటరీ శ్రీధర్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ 100 శాతం జాబ్ గ్యారంటీ ఇస్తున్నా ఈ ప్రథమ్ సంస్థ వారి కి ధన్యవాదాలు. ఈ సంస్థలో ఉచిత శిక్షణ ఇచ్చే ఉద్యోగం ఇస్తున్నారు కావున ఆసక్తిగల బయ్యారం మండల యువతీ యువకులు కో-ఆర్డినేటర్ స్రవంతికి సంప్రదించండి.మేళాలో అనివార్య కారణాలవల్ల పాల్గొనని వారు 9063484855 సంప్రదించి నిరుద్యోగులు శిక్షణ చేసి ఉద్యోగం సంపాదించాలని కోరుకుంటున్నా. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది అన్నారు.

## గురుకుల సొసైటీలో ఉద్యోగం కోసం శ్రీవాణి తల్లిదండ్రుల విజ్ఞప్తి



**పరకాల, జులై 1 (జనంసాక్షి):** పరకాల మండలం మల్లక్కపేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఏకు శ్రీ వాణి నిన్న పాఠశాలలో ఆత్మహత్య చేసుకుని మరణించగా నేడు విద్యార్థిని తల్లిదండ్రులు ఎకు ఈశ్వర్ నీలిమలు తమకు అదే కళాశాలలో ఉద్యోగం కల్పించాలని కోరుతూ ఆర్డిఓ కే. నారాయణ, సొసైటీ జోనల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమది కష్టపడి పని చేసుకునే నిరుపేద కుటుంబమని తమ కూతురు ఆత్మహత్యకు కారకులైన వారికి శిక్ష పడేందుకుగాను తమకు అదే సొసైటీలోని పాఠశాలలో ఉద్యోగం కల్పించాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. భార్యాభర్తలలో ఎవరైనా ఒకరికి ఉద్యోగం కల్పించి తమకు జీవనాధారం ఏర్పడేలా చూడాలని కోరారు. పేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్‌కి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో కలిసి వినతి పత్రం సమర్పించిన

- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు




**ఏటూరునాగారం,జులై 01(జనంసాక్షి):** మండల కేంద్రంలోని గల 4వ వార్డులోని 51మంది లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం 28 మార్చి 2017 నాడు డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు పూర్తి స్థాయిలో నిర్మాణం జరగలేదు, కాంట్రాక్టర్లు మరియు అధికారుల నిర్లక్ష్యంతో 70% ఇండ్లు మాత్రమే పూర్తి అయినవి ఇంకా 30% నిర్మాణం కావలసి ఉన్నది కానీ లబ్ధిదారులు 8 సంవత్సరాల నుండి ఇప్పటివరకు పూరి గుడిసెలలో ఉంటు రకరకాల ఇబ్బందులు పడుతూ గోదావరి ముప్పు వచ్చినప్పుడు పాములు విషపురుగులతో భయ భ్రాంతులకు గురవుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా తమరు దయతలచి ఇకనైనా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల యొక్క నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం జరిపించవలసిందిగా ఏటూరు నాగారం ప్రజల తరపున విజ్ఞప్తి చేసుకుంటున్నాము.

## రాత పుస్తకాలు పలకలు పెన్నులు పెన్సిల్లు పంపిణీ




**జనగామ ప్రతినిధి, జులై 1(జనంసాక్షి):** లయన్స్ నూతన సంవత్సర ప్రారంభం మరియు డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతి శిశు మందిర్ పాఠశాల నందు పూర్వ జోన్ చైర్మన్ లయన్ డాక్టర్ జైన రమేష్ విద్యార్థిని విద్యార్థులకు రాత పుస్తకాలు పలకలు పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు డాక్టర్ మాచర్ల బిక్షపతి మరియు చార్టెడ్ అకౌంటెంట్ లయన్ బుస్సా సిద్దేశ్వర్ గారలను డాక్టర్స్ డే చార్టెడ్ అకౌంటెన్స్ డే సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బండ దయాకర్ రెడ్డి తో పాటు క్లబ్ పెద్దలు పూర్వ రీజియన్ చైర్మన్ ఎడమ సంజీవరెడ్డి, పూర్వ జోన్ చైర్మన్ తీరుపల్లి కృష్ణారెడ్డి, కోశాధికారి కాసం సుకుమార్ క్లబ్ పెద్దలు తొడుపునూరు వెంకటనారాయణ, పాఠశాల పెద్దలు కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానాచార్యులు బాల నర్సయ్య, పాఠశాల అధ్యాపక బృందం ఆచారిని ఆచార్యులు పిల్లలు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన రాజ్ కుమార్ గౌడ్



**పరకాల, జులై 1 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నారపరాజు రామచంద్ర రావు కు బిజెపి పరకాల రూరల్ మండలం అధ్యక్షుడు కాసగాని రాజకుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు, విద్యార్థి నాయకుడిగా, భారతీయ జనతా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉన్న నేత అని కొనియాడారు. పార్టీలో నిబద్ధత కలిగిన క్రియాశీలక నాయకుడని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకువస్తారని అన్నారు.